RNI : TGTEL/25/A1015


# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ | సంపుటి : 01 | సంచిక : 160 శనివారం 28-6-2025 | పేజీలు : 08

**విలేకరులు కావలెను**

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల, జిల్లా, వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



## జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తాం: అమిత్ షా

**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తమిళనాడు బిజెపి నాయకుడు కె. అన్నామలై రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని, అదే సమయంలో ఆయనకు జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. అన్నామలై నాయకత్వంపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. తమిళనాడులో బిజెపి పార్టీని విస్తరించడంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి చేశారని మెచ్చుకున్నారు. అన్నామలై సంస్థాగత నైపుణ్యాలను పార్టీ జాతీయ స్థాయిలో ఉపయోగించుకుంటుందని పేర్కొన్నారు. తమిళనాడు బిజెపి

మిగతా 2లో



## ఆర్ఎస్ఎస్ దండుపాళ్యం రాజ్యాంగ హరణం: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** దేశంలోకి ఇప్పుడు బలీయంగా మరోసారి సంఘ్ పరివార్ దండు దిగింది. వారి ముసుగు తొలిగింది. ఈ ఆర్ఎస్ఎస్ వారికి రాజ్యాంగం అవసరం లేదు. వారు కోరుకునేది మనుస్మృతి అని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సంచాలకులు దత్తాత్రేయ హొసబలే రాజ్యాంగంలోని సామ్యవాద, లౌకిక పదాలను తొలిగించి వేయాలనే డిమాండ్ చేయడంపై రాహుల్ శుక్రవారం స్పందించారు. ఇంతకాలం వరకూ ఉన్న వారి ముసుగులు ఇప్పుడు తీసివేశారు. రాజ్యాంగం అంటే వారికి ఒళ్లు మంట. ఎందుకంటే రాజ్యాంగంలో ఎక్కువగా సమానత, లౌకికత, న్యాయం ప్రస్తావనలు ఉంటాయి. ఇది వీరికి గిట్టదు. అందుకే రాజ్యాంగ పీఠికలోని

మిగతా 2లో


## చావుకబురు చల్లగా.. ముంచుకొస్తున్న

# మరో ముప్పు..

## మరో మహమ్మారి మరింత డేంజర్.!

కరోనా విలయాన్ని ఈ ప్రపంచం మరిచిపోలేదు. మానవాళికి మరణశాసనం లిఖించిన ఘోరకలి ఆ వైరస్. అందుకే అప్పుడప్పుడూ కొత్త వైరస్‌లు బయటపడ్డప్పుడల్లా ప్రపంచం ఉలిక్కిపడుతోంది. ప్రమాదమేమీ లేదని తెలిశాకే ఊపిరిపీల్చుకుంటోంది. వైరస్‌ల పుట్టినింట్లో ఇప్పుడు అలాంటి మహమ్మారే బయటపడింది. యావత్ ప్రపంచాన్నీ భయపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద విలయాన్ని సృష్టించింది కరోనా వైరస్. మనుషుల జీవితాల్ని, ఆర్థికవ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసిందా మహమ్మారి. ఆ షాక్‌నుంచి ప్రపంచం ఇంకా తేరుకోకముందే.. చావుకబురు చల్లగా చెప్పింది చైనా. గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను గుర్తించారు ఆ దేశ శాస్త్రవేత్తలు. వీటిలో కొన్ని ప్రాణాంతక వైరస్‌లకు దగ్గరగా ఉండటం అందరికీ ఆందోళన కలిగిస్తోంది.

2





## వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

### ఏఐ హ్యాకథాన్‌లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం

**ఆంధ్రప్రదేశ్ :** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్‌ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి

మిగతా 2లో



2లో

## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

- మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి
- జీవో 49ను తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నానని స్పష్టం
- ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క

## కాంగ్రెస్ పాలనలో జూరాల ప్రాజెక్ట్‌కు గ్రహణం



2




## పూరి జగన్నాథ రథయాత్ర ఉత్సవంలో అపశృతి.. 500 మందికి పైగా గాయాలు

**పూరి:** ఒడిశాలోని పూరిలో జరిగిన వార్షిక రథయాత్ర ఉత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. ఈ రథయాత్ర ఉత్సవం సందర్భంగా 500 మందికి పైగా భక్తులు గాయపడగా, పలవురి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలో జగన్నాథ రథాన్ని లాగడానికి పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ఈ సంఘటన జరిగినట్లు సమాచారం. ఈ రథయాత్ర సందర్భంగా కొంతమంది స్పృహ కోల్పోయినట్లు వచ్చిన వార్తలపై ఒడిశా మంత్రి ముఖేష్ మహాలింగ్ స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. "అధిక తేమ కారణంగా, ఒకరు లేదా ఇద్దరు భక్తులు కుప్పకూలిపోయారు. రెస్క్యూ బృందాలు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆలయ ప్రాంతంలో ప్రాథమిక

మిగతా 2లో

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి



2

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 28 జూన్ 2025

# చావుకబురు చల్లగా.. ముంచుకొస్తున్న మరో ముప్పు..

చైనాలోని గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను శాస్త్రవేత్తలు గుర్తించారు. గబ్బిలాలైనా జనవాసాల్లో ఉండే జీవులే కావటంతో వాటి ద్వారా పశువులు, మనుషులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. 2017 నుంచి 2021 మధ్య చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో 142 గబ్బిలాల కిడ్నీ కణజాలంలో 22 వైరస్‌లను గుర్తించారు. జన్యుపరంగా ఈ వైరస్‌లలో రెండు.. ప్రాణాంతకమైన హెండ్రా, నిపా హెనిపా వైరస్‌లకు దగ్గరగా ఉన్నాయి.
వైరస్‌లు గుర్తించిన గబ్బిలాలు గ్రామీణ ప్రాంతాల్లోని పండ్ల తోటల దగ్గర నివసిస్తున్నాయి. ఈ గబ్బిలాల మూత్రం ద్వారా హెనిపా వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. గబ్బిలాల ద్వారా కలుషితమైన పండ్లను మనుషులు, జంతువులు తింటే.. వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. ఇంతకుముందు తెలియని రెండు కొత్త వైరస్‌లకు.. యునాన్ బ్యాట్ హెనిపావైరస్ వన్, టూ అని పేరు పెట్టారు. కొత్తగా గుర్తించిన యునాన్ బ్యాట్ వైరస్‌లు.. ప్రమాదకరమైన హెనిపావైరస్‌ల వైరస్‌లతో 52 నుంచి 57 శాతం జన్యువుని పంచుకుంటాయి. అందుకే కొత్త వైరస్‌లు కలవరపెడుతున్నాయి. గబ్బిలాలు పండ్లు, కూరగాయలను తినడం వల్ల వాటి నుంచి వైరస్ వ్యాప్తి చెందుతుంది. అలాగే గబ్బిలాల మూత్రం నుంచి కూడా ఈ వైరస్ మానవులకు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. వీటివల్ల ఇంకా తీవ్రమైన వ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు. ఈ కొత్త వైరస్‌లు మానవ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ప్రాణాంతక వ్యాధులుగా మారతాయి. నిపా వంటి వైరస్ ఒకసారి శరీరంలోకి ప్రవేశించాక మెదడు పనితీరుకు తీవ్ర నష్టం కలిగించడమే కాదు, శ్వాస ప్రక్రియని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొన్ని గంటల్లోనే మరణాలకు దారితీసే ప్రమాదం ఉంది. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఒక కొత్త పరాన్నజీవితో పాటు రెండు కొత్త బాక్టీరియా జాతులను కూడా కనిపెట్టారు. గబ్బిలాలలో అధ్యయనం చేయని కణజాలాల్లో.. చాలా మైక్రోబియల్ థ్రెట్స్ పొంచిఉన్నాయని తాజా పరిశోధనతో తేలింది. వీటి ద్వారా జెనోటిక్ ట్రాన్స్‌మిషన్ జరిగే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. కరోనా పీడకల తర్వాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమున్నా.. గబ్బిలాల వైరస్‌ల విషయం ప్రపంచానికి మరో ప్రమాద హెచ్చరికగా మారింది. ఈ వైరస్‌లు వేగంగా వ్యాపిస్తే ప్రపంచం మరో మహమ్మారితో తలపడాల్సి వస్తుందని భయపడుతున్నారు.

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్దతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యిండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు.
ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.
ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ది పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ... థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృధా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు.
వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్భలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు.
అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు.
రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో జూరాల ప్రాజెక్టుకు గ్రహణం : కెటిఆర్

**హైదరాబాద్ :** సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు.
ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, ఆఫ్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.
జూరాల ప్రాజెక్టు ఘటన జరిగి ఒక్కరోజు కూడా గడవకముందే, ఇప్పుడు హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే మంజీరా బ్యారేజీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, ఆఫ్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు. స్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.
రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

# జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తాం: అమిత్ షా

అధ్యక్షుడిగా అన్నామలై ప్రశంసనీయమైన విజయాలు సాధించారని.. జాతీయ స్థాయిలో అన్నామలై నైపుణ్యాలను బిజెపి ఉపయోగించుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, 2026లో తమిళనాడు రాష్ట్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డియే) కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ఇటీవల అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి, ఎఐఎడిఎంకెలతో కూడిన ఎన్డియే కూటమి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్ఎస్ఎస్ దండుపాళ్యం రాజ్యాంగ హరణం: రాహుల్ గాంధీ

సెక్యులర్, సోషలిస్టు పదాలను తీసివేయాలనే నినాదం బలోపేతం అవుతోందని వ్యాఖ్యానించారు.'వారికి మనుస్మృతి అత్యవసరం. బడుగు అణగారిన వర్గాలు వారి హక్కుల హరణనే ఈ దండు పాళ్యం ఆలోచనా విధానం అన్నారు. రాజ్యాంగం నుంచి అత్యంత శక్తివంతపు ఆయుధం వంటి కీలక పదాల అపహరణ వీరి ప్రధాన లక్షం అని విమర్శించారు.
ఆర్ఎస్ఎస్ వారి నిజమైన అజెండా , వారి మను జెండా ఇప్పుడు తిరిగి రెపరెపలాడుతోందన్నారు. అయితే ఆర్ఎస్ఎస్ పగటికలలు నిజం కాబోవని స్పష్టం చేశారు. వారి కుయుక్తులను తిప్పికొడుతామన్నారు. ప్రతి దేశభక్తియుత పౌరుడు , నిజమైన భారతీయుడు తమ తుది శ్వాసల వరకూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పీఠికలోని అంశాలను ప్రాణప్రదం చేసుకుంటారని ఈ ప్రతిపక్ష నేత తెలిపారు.

# పూరి జగన్నాథ రథయాత్ర ఉత్సవంలో అపశృతి.. 500 మందికి పైగా గాయాలు

ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. గాయపడిన వారికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించా. ఆసుపత్రిని కూడా సందర్శిస్తాను" అని పేర్కొన్నారు.కాగా, 12వ శతాబ్దపు పుణ్యక్షేత్రం దగ్గర నుండి శ్రీ గుండిచా ఆలయం వైపు వెళ్లే రహదారిపై వేలాది మంది జగన్నాథుడు, అతని తోబుట్టువుల రథాలను తాళ్లతో లాగారు. శుక్రవారం రథయాత్ర ఉత్సవం ప్రధాన భాగం ప్రారంభమైంది. ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, పలువురు ప్రముఖులు జగన్నాథుడు, దేవి సుభద్ర, బలభద్ర స్వామి రథాన్ని లాగిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం: బాబా రామ్ దేవ్

ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.


**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అర్ధరాత్రి మేసేజ్.. బ్లూ టిక్ రాగానే డిలీట్

**- తోటి ఉద్యోగిని మేసేజ్‌లతో వేధిస్తున్న ఉపాధ్యాయుడు అరెస్ట్**

**- 15 రోజుల్లో 141 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్**



ప్రతిరోజు అర్ధరాత్రి కొత్త ఫోన్ నంబర్ నుంచి తన తోటి ఉపాధ్యాయురాలికి వాట్సాప్ మేసేజ్ చేస్తాడు.. బ్లూటిక్ రాగానే డిలీట్ చేస్తాడు. పగలు స్కూల్‌లో కలువగానే యథావిధిగా మాట్లాడుతున్నాడు. అతడి ప్రవర్తన, మాటల్లో తేడా గమనించిన ఉపాధ్యాయురాలు అతడి ఫోన్ చెక్ చేసింది. తన అనుమానాలు నిజం కావడంతో రాచకొండ షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తోటి ఉపాధ్యాయుడే ఇదంతా చేస్తున్నాడని గుర్తించి అరెస్ట్ చేశారు. ఇలా ఒకటా రెండా వివిధ రకాల ఫిర్యాదులు అందుకున్న షీ టీమ్ పదిహేను రోజుల్లో 141 మందిని పట్టుకున్నట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయి అపరేషన్లు చేస్తున్నాయని, మహిళలను వేధించే వారి చేష్టలను సాక్ష్యాధారాలతో వీడియో తీసి నిందితులను పట్టుకొని న్యాయస్థానాలలో హాజరుపరుస్తున్నారని వివరించారు. వేధింపులు భరించాల్సిన అవసరం లేదని.. ధైర్యంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 28 జూన్ 2025

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ .భూదాన భూములు భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్



**నేటి సత్యం మహేశ్వరం. జూన్ 27..** రోజురోజుకు ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని భూ కబ్జాదారుల నుండి వాటిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశాడు
శుక్రవారం నాడు మహేశ్వరం పట్టణంలోని %బాఎజీ% కన్వెన్షన్ హాల్ లో జరిగిన సిపిఐ 12వ మహేశ్వరం మరియు కందుకూరు మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు మరియు భూదాన భూములు ఇతర మిగులు భూములో అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్ల భూ కబ్జాదారులు యదేచ్చగా ఆ భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆయన విమర్శించారు
సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పట్టణ కేంద్రాలలో విస్తృతంగా సంబరాలను నిర్వహించాలని సిపిఐ చరిత్రను ప్రజలకు తెలిపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి ఆనాటి బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశంలో విప్లవద్యమాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ కార్యకర్తలు ప్రజలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు
రాబోయే కాలంలో జిల్లావ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు
ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు నియోజకవర్గ కన్వీనర్ దత్తు నాయక్ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య కందుకూరు మండల కార్యదర్శి రాజు దేవేందర్ గౌడ్ బ్రహ్మచారి యాదగిరి పాల్గొన్నారుమహేశ్వరం నూతన కమిటీ ఎన్నిక మండల కార్యదర్శిగా దేవేందర్ గౌడ్ సహాయ సహాయ కార్యదర్శి బ్రహ్మచారి వీరితోపాటు 9 మంది కార్యవర్గం 21 మందితో కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య ప్రకటించారు. కందుకూరు మండలం కార్యదర్శిగా కొమ్మగల రాజు 9 మంది కౌన్సిల్ సభ్యులు ఏకీభ్రంగా ఎన్నిక కావడం జరిగింది.

# కొల్లాపూర్ ఆర్టీసీ డిపో నుండి కొండ్రావుపల్లి మీదుగా వనపర్తి జిల్లా కు బస్సు సౌకర్యం...



**కొల్లాపూర్ జూన్ 27 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** కొల్లాపూర్ ఆర్టీసీ డిపో నుండి కొండ్రావుపల్లి మీదు గా వనపర్తి జిల్లా కేంద్రం కు వెళ్ళుటకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించినట్లు కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమాశంకర్ తెలియజేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణలో శుక్రవారం డిపో మేనేజర్ ఉమాశంకర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజల, ప్రయాణికుల అభ్యర్థన మేరకు ఈ బస్సు సౌకర్యాన్ని శుక్రవారం నుండి ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. ఈ నూతన బస్సు ప్రతిరోజు కొల్లాపూర్ నుండి ఉదయం 6 గంటల50 నిమిషాలకు బయలుదేరి కొండ్రావుపల్లి మీదుగా ఎత్తం ,మైలారం, నాగులపల్లి తండా, నాగులపల్లి, ముత్తిరెడ్డి పల్లి, తుర్కదిన్నె, సింగాయపల్లి, రేమద్దుల, ఏదుట్ల, గోపాల్ పేట్ గుండా వనపర్తి జిల్లా కేంద్రానికి ఉదయం 8గంటల 40కి చేరుకుంటుందని ఆయన ప్రయాణికులకు తెలియజేశారు.

తిరిగి అదే బస్సు వనపర్తి జిల్లా కేంద్రం నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి అదే రూట్ గుండా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమునకు ఉదయం 10:50 నిమిషాలకు చేరుకుంటుందని, తిరిగి మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాలకు కొల్లాపూర్ నుండి బయలుదేరి కొండ్రాపల్లి మీదుగా వనపర్తికి సాయంత్రం 5 గంటల10 నిమిషాలకు చేరుకుంటుందని, తిరిగి వనపర్తి నుండి సాయంత్రం ఐదున్నర గంటలకు బయలుదేరి కొండ్రావుపల్లి మీదుగా కొల్లాపూర్ కు చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలియజేశారు.

నూతనముగా ప్రారంభిస్తున్న ఇట్టి బస్సు సౌకర్య సేవలను ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చస్తూ సురక్షితంగా క్షేమముగా తమ తమ గ్రామాలకు చేరుకోవాలని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉమా శంకర్ ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# మహబూబ్ నగర్ ప్రజలకు జననమే కానీ జీవనము అవసరము లేదా.



**కొల్లాపూర్ జూన్ 27 ( నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** సాగునీటి లేమి, కరువు పాటకాలు వలసలు విస్తాపన ఎంతకాలం...? అని పాలమూరు అధ్యయన వేదిక నాయకులు పాలకులను ప్రశ్నించారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యం లో తేదీ 5 జూలై నెల 2025 శనివారం రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు దొడ్డి కొమరయ్య హాల్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదు నందు ఈ అంశముపై సదస్సు నిర్వహించబడుతున్నది వారు తెలియజేశారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూమహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు జననమే కానీ జీవనం అవసరం లేదా..? పాలమూరు జిల్లాలో రెండు దశాబ్ద కాలాల పోరాటం లో నుండి తెలంగాణ సాయుధ పోరాటం లో రెండు దశల తెలంగాణ ఉద్యమం లో నల్లమల్ల విప్లవద్యమం లో భాగమై పోరాడారు అని, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఏర్పడిన ప్రభుత్వాలు, పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. పాలకవర్గాలు ప్రభుత్వాలు ఇక్కడి నీటిమీద భూముల మీద భూగర్భ సంపద మీద ప్రజల రెక్కల కష్టం మీద దృష్టి పెట్టి తరలించాయి దురాక్రమించాయి కానీ స్థానిక ప్రజలకు స్థానికం గా గౌరవం గా జీవించే పరిస్థితులు కల్పించలేదు అని వారు విమర్శించారు. అందుకే ఇక్కడి ప్రజలకు జననమే కానీ జీవనం అక్కర్లేదా అని ప్రశ్నించడానికి ఒక సదస్సు నిర్వహించడం కోసం ఈ రోజు కరపత్రం రిలీజ్ చేయడం జరిగినది అని వారన్నారు. ఈ ప్రాంతం లోని మేధావులు రైతులు కార్మిక కర్షకులు ఈ సదస్సులో పాల్గొని పాలమూరు ప్రాజెక్టుల పైన పాలమూరు ప్రజల బ్రతుకుతెరువు పైన సమాలోచన చేయడం కోసం మీ సూచనలు మీ ఆలోచనలు పంచుకోవడం కోసం ఈ కార్యక్రమం లో మీరు పాల్గొనాలని సవినయం గా విజ్ఞప్తి చేస్తున్నాం అని వారన్నారు.

ఈ కార్యక్రమం లో గుందిమల్ల సాధన సమితి నాయకులు కె. పెద్ద మల్లయ్య, మాదాసి కురువ మరియు ఎం. కాశన్న యాదవ్, కొల్లాపూర్ పట్టణ సిపిఐ కార్యదర్శి ఎం.డి. యూసుఫ్ , తిరుపతయ్య, విజయ్, రాజు, ఖాసిం, పీ. కృష్ణయ్య, ఆర్. రాముడు, పి. రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని....



కొల్లాపూర్ ,జూన్ 27 ( నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)
కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలాలను ఇండ్ల నిర్మాణాల కొరకు మంజూరు చేయాలని పక్కా గృహ నిర్మాణాలను మంజూరు చేయాలని వెల్లటూరు గొందిమల్ల వంతెన సాధన సమితి నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణాల కొరకు స్థలాలను మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ లోని ఆర్డిఓ కార్యాలయం ముందు జర్నలిస్టులు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల కు వెల్లటూరు గొంది మల్ల వంతెన సాధన సమితి నాయకులు పెద్ద మల్లయ్య కాశన్నలు పాల్గొని జర్నలిస్టులకు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వెల్లటూరు గుందిమల్ల సాధన సమితి నాయకులు డిమాండ్ చేస్తూ, స్థానిక శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు న్యాయమైనవి అని , జర్నలిస్టులు చేస్తున్న నిరాహార దీక్షలకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ దీక్ష లో వెల్టూరు గుందిమల్ల సాధన సమితి నాయకులు కే. పెద్ద మల్లయ్య, మాదాసి కురువ
ఏం. కాశన్న యాదవ్ పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ లో ఘనంగా చిత్రక ఫ్యాబ్రిక్స్ బోటిక్యూ ప్రారంభోత్సవం



**తుర్కయంజాల్ :జూన్ 27 (నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** నాగార్జున సాగర్ జాతీయ రహదారి తుర్కయంజాల్ లోని షోరూం ప్రక్కన శుక్రవారం చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు నిర్వాహకులు తేజస్విని, సుకన్య, నరసింహారెడ్డిలతో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల మహిళలు యువతులకు నాణ్యతతో కూడిన వస్త్రాలను అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు నిర్వాహకులు తుర్కయంజాల్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు తేజస్విని సుకన్య నరసింహారెడ్డి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఫ్యాబ్రిక్స్ బోటి క్యు వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం తమ ప్రత్యేకత అన్నారు. ఈ అవకాశాన్ని తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్,నోముల దయానంద్ గౌడ్,కోశిక ఐలయ్య,బిజెపి పార్టీ నాయకులు బచ్చిగళ్ళ. రమేష్,పాండాల శ్రీధర్,బద్దం రవీందర్,గంగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నువ్వా.. మా రేవంత్ రెడ్డిని విమర్శించేది..

**గురివింద గింజ తన నలుపెరగదంట..!**

**ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై మండిపడ్డ కాంగ్రెస్**

**కేసీఆర్ వలనే బనకచర్ల..**

**షాద్ నగర్ సీనియర్ నేత, కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్**



**నేటి సత్యం షాద్నగర్. జూన్ 27**జగన్ సీఎం అయ్యాక.. అప్పటి మంత్రి రోజా ఇంటిదగ్గర కేసీఆర్ ఏం మాట్లాడారో కూడా అందరూ చూశారని 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు.. కలిసి పనిచేస్తాం. సమర్థమైన సీఎంగా జగన్ ఉన్నారు. నేను పెద్దన్నగా పూర్తిగా సహకరిస్తా. రాయలసీమను రతనాలసీమగా చేస్తా" అని కేసీఆర్ మీడియా సాక్షిగా మాట్లాడితే ఆయన కూతురు ఎమ్మెల్సీ కవిత "గురివింద తన నలుపెరుగదన్న" సామెతల వ్యవహరిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్, షాద్ నగర్ సీనియర్ నాయకులు పి రఘునాయక్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రఘునాయక్ పేర్కొంటూ.. జాగృతి మహిళా నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మతిభ్రమించినట్లు ఉందని రఘునాయక్ విమర్శించారు. బనకచర్ల పాపం మీ అయ్యదే అన్న సోయి నీకు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు మొదలుపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును గతంలో 2016లో చంద్రబాబు, కేసీఆర్ మాట్లాడుకున్న అంశాల ప్రాతిపదికనే ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్ సీఎం అయ్యాక.. అప్పటి మంత్రి రోజా ఇంటిదగ్గర కేసీఆర్ ఏం మాట్లాడారో కూడా అందరూ చూశారని పేర్కొన్నారు. "బేసిన్లు లేవు, భేషజాలు లేవు.. కలిసి పనిచేస్తాం. సమర్థమైన సీఎంగా జగన్ ఉన్నారు. నేను పెద్దన్నగా పూర్తిగా సహకరిస్తా. రాయలసీమను రతనాలసీమగా చేస్తా" అని కేసీఆర్ అప్పుడు చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. శాసనసభలో, వివిధ సందర్భాల్లో.. గోదావరి జలాలను పెన్నా ప్రాంతానికి తరలించడానికి ఆమోదించి, ప్రాజెక్టును ప్రారంభించడానికి అవకాశం కల్పించి, ప్రోత్సహించిందే కేసీఆర్, హరీశ్ అని రఘు నాయక్ దుయ్యబట్టారు. చంద్రబాబు గోదావరి జలాలను బనకచర్ల వరకూ తరలించడానికి 200 టీఎంసీల ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించారని.. పరోక్షంగా మరో 100 టీఎంసీలను కలిపి మొత్తం 300 టీఎంసీల ప్రాజెక్టుకు సివిల్ వర్క్‌లు పూర్తి చేస్తున్నారని రఘు తెలిపారు. గతంలో చర్చల సందర్భంగా కేసీఆర్.. 400 టీఎంసీల తరలింపునకు ప్రతిపాదన ఇచ్చారని గుర్తుచేశారు. ఆ ప్రతిపాదనల ప్రకారమే చంద్రబాబు వ్యవహరిస్తే.. మొత్తం 400 టీఎంసీలను తీసుకెళ్లినా ఆశ్చర్యం లేదన్నారు. అందుకే ఈ ప్రాజెక్టు గురించి ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడగానే వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఢిల్లీ వెళ్లి ఫిర్యాదులు చేశారన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీపై కవిత బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**నువ్వా.. మా రేవంత్ రెడ్డిని విమర్శించేది..**

లిక్కర్ మాఫియా తో కలిసి అక్రమ దందా సాగించి తిహార్ జైలు పాలై చిప్పకూడు తిన్న కవిత మాట్లాడే మాటలు చూస్తుంటే జాలి వేస్తుందని రఘునాయక్ విమర్శించారు. గురివింద తన నలుపు ఎరగదన్న సామెత చందంగా కవిత వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ప్రజలు ఈసడించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ మహిళల పరువు తీసిన కవితకు తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఆమె తండ్రి కెసిఆర్ తల్లి శోభతో కలిసి ఆంధ్రప్రదేశ్ పర్యటనలు రోజా ఇంట్లో నాటుకోడి పులుసు రాగిసంకటి ముద్ద రొయ్యల పులుసు తిన్నప్పుడు బనకచర్ల గురించి ప్రశ్నించలేదని నిలదీశారు. మీకు నచ్చితే ఒక లెక్క నచ్చకపోతే మరో లెక్కల బనకచర్లపై మాట్లాడేందుకు సిగ్గు శరం ఉండాలని ఘాటుగా స్పందించారు. తండ్రి కెసిఆర్ వెంట వెళ్లి ఆంధ్రులు పెట్టిన తిండి దొబ్బితిని ఇప్పుడు మాట మార్చడానికి టిఆర్ఎస్ నాయకులకు కవితకు అందరికి సిగ్గుండాలి అని పేర్కొన్నారు. బనకచర్ల వ్యవహారంపై రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు మాట్లాడితే కవితను తెలంగాణ కాంగ్రెస్ మహిళలు తాటతీస్తారని హెచ్చరించారు..

# వనపర్తి పందుల గుంపు బైక్ ని ఢీ కొట్టడంతో వ్యక్తి గాయాలు



**వనపర్తి: జూన్ 27 నేటి సత్యం** వనపర్తి మండల పరిధి లోని దాత్తయపల్లి గ్రామస్తుడు సత్తార్ల ఆంజనేయులు ఉదయం పాలు అమ్మడానికి వనపర్తి టౌన్ కు బైక్ పై వెళ్తుండగా పెద్దమిట్ట అడవి ప్రాంతంలో అడవి పందుల గుంపు బైక్ ని ఢీ కొట్టడంతో అతడు కిందపడి తీవ్రగాయలు అయ్యాయి. అటుగా వెళుతున్న ప్రయాణికులు గమనించి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా గాయాలు తీవ్రతను గమనించి డాక్టర్లు బాధితుడిని హైదరాబాద్ తరలించాలని సూచించారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 28 జూన్ 2025

# మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు



**నేటి సత్యం నర్సింహులపేట,జూన్ 27..** విద్యార్థులు మంచిగా చదువుకుంటే మంచి బహుమతులు అందజేస్తామని యూత్ నాయకుడు బండి రమేష్ అన్నారు. శుక్రవారం నర్సింహులపేట గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 35 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బహుకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఇబ్బందులు ఉంటే తెలపాలని కోరగా పదవ తరగతి విద్యార్థులు మాకు మార్కర్ బోర్డు అవసరం ఉందని చెప్పగా వెంటనే వారం రోజుల్లో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.మంచిగా చదువుకుని తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి బాల్య మిత్రులు కొండబత్తిని రవికుమార్,బండి రమేష్,హాస్టల్ సిబ్బంది అనిల్,మహేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# యుద్ధభూముల్లో జీవితపోరాటం



బాంబుల దాడులు, సైనిక బలగాల కవాతు విన్యాసాలు, సైరన్ల హెచ్చరికలు, నగరాల విధ్వంసాలు.. ఇలాంటి అత్యంత భయానక వాతావరణంలోనూ తమ జీవనపోరాటం కోసం ఆరోగ్య సంరక్షకులుగా, నిర్మాణాల కూలీలుగా, తాపీ మేస్త్రీలుగా, ఎలక్ట్రీషియన్లు, పెయింటర్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ఎందరో భారతీయులు గత కొన్నేళ్లుగా మనుగడ సాగిస్తున్నారు. అక్కడి యూనివర్శిటీల్లోనూ ఎందరో భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇరాన్ దేశాల మధ్య కొన్ని రోజులపాటు యుద్ధం బీభత్సంగా సాగింది. ప్రవాస భారతీయులను స్వదేశానికి రప్పించాలన్న బాధ్యతతో భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధు పేరుతో అక్కడి భారతీయులను తరలించడం ప్రారంభించింది. పొరుగు దేశాలైన శ్రీలంక, నేపాల్ వాసులకు కూడా ఆపరేషన్ సింధు సహకరిస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుంచి 2858 మందిని, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని కేంద్ర ప్రభుత్వం రప్పించ గలగడం హర్షించదగిన చొరవే. అయితే గత కొన్నేళ్లుగా ఆ దేశాల్లో వివిధ వృత్తులు, ఉద్యోగాలు చేస్తూ బతుకుతున్న వారు మాత్రం తిరిగి భారత్‌కు రావడానికి ఇష్టపడడం లేదు. దేశాల యుద్ధం (%ఔుతీ చీఫ్ఱశీఅం%) కన్నా తమ జీవన పోరాటం ముఖ్యమన్న అభిప్రాయం వారిలో కనిపిస్తోంది. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదుగుతున్న భారత్‌లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కొందరు ఆ దేశాలే తమ జీవనోపాధికి గమ్యస్థానాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. భారత ప్రభుత్వానికి ఇదో పెద్ద సవాలు. దేశంలో పౌరుల భద్రతకు ఢోకా లేదని, ఇతరత్రా సహకారం లభిస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీలు ఉంటున్నా దాని ప్రభావం ఎంతవరకు పనిచేస్తుందో ప్రశ్నార్థకం. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో ప్రస్తుతం ఉంటున్న భారతీయుల్లో కేవలం 10 నుంచి 12 శాతం మంది మాత్రమే స్వదేశం భారత్‌కు తిరిగి వస్తున్నారని ఇజ్రాయెల్ లోని ప్రవాస భారతీయ ప్రతినిధులు చెబుతున్నారు.

ఇజ్రాయెల్‌లో 15,000 మంది భారతీయులు ఆరోగ్య సంరక్షకులుగా ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు చెందినవారే. ఇజ్రాయెల్‌లో తెలంగాణ ఆరోగ్య సంరక్షకులు నెలకు రూ. 1,50,000 వరకు సంపాదిస్తున్నారు. ఆహారం, వసతి తదితర సౌకర్యాలు వీరికి ఉచితంగా లభిస్తున్నాయి. ఇటువంటి సౌకర్యాలు స్వదేశం భారత్‌లో తమకు లభిస్తాయా? అన్న ప్రశ్న ఎదురవుతోంది. 'సంఘర్షణ అన్నది తమకు కొత్తేమీ కాదు. హమాస్, హెజ్బొల్లా, హౌతీస్ ఇలా ఎన్నో ఉగ్రవాద గ్రూపుల నుంచి నిత్యం తమకు సంఘర్షణలు ఎదురవుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్ ఐరన్‌డ్రోమ్ మమ్మల్ని నిత్యం రక్షిస్తోంది. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, అపార్టుమెంట్లు ఇలా ప్రతిచోట భూగర్భ బంకర్లు ఉన్నాయి. అందువల్ల మా భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదు' అన్న నమ్మకం ప్రవాస భారతీయుల్లో కనిపిస్తోంది. ఇక విద్యార్థుల చదువుల విషయానికొస్తే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల్లో చదువులకయ్యే ఖర్చు భారత్‌తో పోలిస్తే చాలా తక్కువ. ఒక్క ఇరాన్‌లోనే 4000 మంది భారతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. వీరిలో సగానికి సగం మంది కశ్మీర్ విద్యార్థులే. భారత్‌లో ఎంబిబిఎస్ సీటు ప్రైవేట్ కాలేజీల్లో సంపాదించాలంటే రూ. కోటి వరకు ఖర్చు పెట్టవలసివస్తుంది. అదే ఇరాన్‌లో మొత్తం ఎంబిబిఎస్ కోర్సుకు రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది. దీనికి కారణం ఇరాన్‌లో యూనివర్శిటీలకు అక్కడి ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోంది.2023 లో భారత్ ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం ఫలితంగా నిర్మాణ రంగం, నర్సింగ్‌ల్లో భారత కార్మికుల కోటా పెరిగింది. నెలవారీ వేతనాలు రూ. లక్ష దాటాయి. దీనికి తోడు వైద్య బీమా వంటి సౌకర్యాలు లభిస్తున్నాయి. ఇటువంటి ప్రయోజనాలు భారత్‌లో లభిస్తాయని ఊహించడం కష్టమే.

ఇదిలా ఉండగా యుద్ధం జరిగే ప్రాంతాల్లో ఉద్యోగాలు, వృత్తులు చేయడం ప్రాణాలతో చెలగాటం. కానీ దీనికి ప్రవాసీయులు భయపడడం లేదు. పైగా యుద్ధం జరిగే చోట పనులు చేస్తే తమకు ఎక్కువ ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. స్వదేశంలో లభించే ఆదాయం కన్నా ఏడాదిలో ఐదు రెట్లు ఆదాయం సంపాదించవచ్చని అంటున్నారు. యుద్ధాల బాధితులమని వారు ఆవేదన చెందడం లేదు. అలా తమను గుర్తించవద్దని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి ప్రవాస భారతీయుల్లో అనేక మంది ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన వారే కావడం గమనార్హం. స్వదేశంలో తమకు తగిన వేతనాలు ఎక్కువగా లభిస్తాయన్న ఆశ వారిలో కలగడం లేదు. అందుకే ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధోన్మాద దేశాలైనప్పటికీ, తమ బతుకులకు ఆసరా కల్పించే దేశాలన్న నమ్మకం వారిలో కనిపిస్తోంది.ఇక భారతీయులను తరలించే రిస్కు ఆపరేషన్లు కూడా వారికి కొత్తేమీ కాదు. 2023 ఏప్రిల్ మే నెలల్లో 3000 మంది కన్నా ఎక్కువ మంది భారతీయులు సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరీ ద్వారా విమానాల్లో భారత్‌కు తరలి వచ్చారు. అంతకు ముందు 1990లో మొదటి గల్ఫ్ యుద్ధంలో భారతీయులను తరలించడం జరిగింది. 2015 లో యెమెన్ నుంచి ఆపరేషన్ రాహత్ పేరున, అలాగే 2022లో ఉక్రెయిన్ నుంచి భారతీయ పౌరులను తరలించే ప్రయత్నాలు జరిగాయి. యుద్ధభూముల్లో వ్యక్తిగత భద్రత కన్నా ఆర్థిక భద్రత, కుటుంబ సంక్షేమం ప్రాధాన్యాలుగా ఉంటున్నాయి. పొరుగున ఉన్న గాజాలో యుద్ధ భయానక సంఘటనలు, పౌరుల మరణాలు, విధ్వంసాలు ఎక్కువగా సాగుతున్నప్పటికీ, అవేవీ వీరు పట్టించుకోవడం లేదు.

# తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులను ఆదుకోండి

**అబ్దుల్లాపూర్ మెట్:జూన్ 27 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న**
ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి లోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 సిపిఐ ఆఫీస్ లో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి వేణుగోపాల చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లె నరసింహ మాట్లాడుతూ.... సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని రాష్ట్రస్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని పల్లె నరసింహ తెలిపారు. ఈనెల 30న జరిగే సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఉద్యమ కళాకారులకు సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిల్లల చదువులకు ప్రయాణాల్లో రాయితీలు ప్రకటించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారులకు కోట ఇవ్వాలని క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని, ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కళాకారుల తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 30న జరిగే సదస్సులో రంగారెడ్డి జిల్లా కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధమ పాత్ర పోషించారని




భారత కమ్యూనిస్టు పార్టీ ఏ పోరాటంలో నైనా కళాకారుల పాత్ర ముందుంటుందని ప్రజా నాయకుడు ఏ మీటింగ్ పెట్టి మాట్లాడాలన్నా ముందుగా కళాకారులు తమ పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి కూర్చోబెట్టిన తర్వాతే నాయకుని ప్రసంగం ఉంటుందని కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులకు ఎల్లవేళలా వారికి సంబంధించిన డప్పులు, బట్టలు, చీరలు, గజ్జలు రకరకాల వస్తువులు తీసుకోవడానికి తీసుకోవడానికి ప్రజానాట్యమండలి ఇన్చార్జిగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి భాస్కర్, కోలాట బృందం నాయకులు అడిమాయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, శైలజ, మల్లేష్, మరియు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామానుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ౌా% సమతామూర్తి%ౌా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ౌా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్య నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది.

కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాథేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయలేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడుతుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసారు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ౌా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పథం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 28 జూన్ 2025

# అమ్మాయిలు ఆకాశమే హద్దుగా ఎదగాలన్నదే ఆమె ఆశయం!







**పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. 'వాయిస్ ఫర్ గర్ల్స్' లక్ష్యం అదేనంటున్నారు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్.**

అమ్మాయి పెద్ద మనిషి అయిపోగానే ఆంక్షలు మొదలవుతాయి. 'ఇలా ఉండాలి. అది చేయొద్దు. ఇది చేయొద్దు. బయటికి పోవద్దు. అబ్బాయిలతో మాట్లాడొద్దు' వగైరా వగైరా హద్దులు గీస్తారు. చిన్న వయసులో అయితే తక్కువ కట్నంతో పెండ్లి అవుతుందని తల్లిదండ్రులు అనుకుంటారు. వివాహానికి ఒప్పుకొని తీరాలని ఆడపిల్లలపై ఒత్తిడి చేస్తారు. దీనివల్ల వాళ్లు చదువులకు, మంచి భవితకు దూరం అవుతారు. చదువుకునే అమ్మాయిల ఆలోచనల్ని పెండ్లి నుంచి తప్పించి ఉన్నత విద్య, మంచి భవిష్యత్ వైపు నడిపించడమే 'వాయిస్ ఫర్ గర్ల్స్' ఆశయం.

### గ్రామీణులే లక్ష్యం..

ఆడపిల్లలకు చదువు ప్రాధాన్యం చెప్పి.. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, గృహ హింస పట్ల అవగాహన కల్పించడం ద్వారా లైంగిక సమానత్వం సాధించవచ్చు. అందుకే, వాయిస్ ఫర్ గర్ల్స్ బాలికలు చదివే విద్యా సంస్థలకు వెళ్లి అమ్మాయిల ఆలోచనల మార్పునకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. గ్రామీణ బాలికలకు బయటి అవకాశాల గురించి తెలియదు. కాబట్టి గ్రామీణ ఇంటర్, డిగ్రీ విద్యార్థులపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. ఇప్పటికే, 75 గవర్నమెంట్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాం. దాదాపు 200 విద్యా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ఆ ఆవరణలలో ఏడాదికి మూడు క్యాంపులు నిర్వహిస్తాం. మొదటి క్యాంప్‌లో టీనేజ్‌లో వచ్చే శారీరక మార్పుల గురించి తెలియజేస్తాం. ఆడపిల్లల ఆరోగ్య సమస్యలు, పీరియడ్స్ సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి అవగాహన కల్పిస్తాం. వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తాం. రెండో క్యాంప్‌లో చదువు, కెరీర్ గురించి అవగాహన కల్పిస్తాం. అమ్మాయిలు కాలేజ్ చదువుకు దూరం కావడానికి ప్రధాన కారణం పెండ్లి. ఈ ప్రమాదాన్ని తప్పించుకుంటే విశ్వవిద్యాలయాల మెట్లెక్కుతారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారు. నిజానికి, అమ్మాయిలంతా మంచి కెరీర్‌నే కోరుకుంటారు. కానీ, దాన్నెలా సాధించాలో తెలియదు. అందుకే చదువుకుంటే జరిగే మేలు ఏమిటన్నది ముందుగా తెలియాలి. 'పెండ్లి కంటే చదువే ముఖ్యం' అనే భావన వాళ్లలో పెంపొందించాలి. మూడో క్యాంప్‌లో మేం చేస్తున్నది అదే.

### 'నో' చెప్పాల్సిందే

శారీరక, మానసిక, లైంగిక హింస గురించి చాలామందికి సరైన అవగాహన లేదు. లైంగిక వేధింపులకు గురవుతున్నా అర్థం చేసుకోలేరు. అర్థమైనా 'నాదే తప్పేమో' అని భయపడతారు. ఆ హింసను గుర్తించి, విశ్వసనీయ వ్యక్తులతో ఎలా పంచుకోవాలో బోధిస్తాం. చట్టప్రకారంగా ఎలా రక్షణ పొందాలో వివరిస్తాం. 'నో' చెప్పడం నేర్పిస్తాం. ఫలానా డియోడరెంట్ వాడితే చాలు.. అమ్మాయిలంతా వెంటపడతారని భ్రమ పడిపోయే అబ్బాయిలు తిరస్కరణను ఫెయిల్యూర్‌గా భావిస్తారు. అమ్మాయి ఎందుకు కాదన్నదనే కోణంలో ఆలోచించరు. నెగెటివ్ ఉద్వేగాన్ని బుర్రనిండా నింపుకొని ఆత్మహత్య దాకా పోతున్నారు. 'నన్ను లవ్ చేయాల్సిందే' అని భయపెడుతున్నారు. 'నో.. చెప్పడం ఆమె హక్కు' అని గ్రహించడం లేదు. రిజెక్షన్, ఫెయిల్యూర్ సాధారణం అని అబ్బాయిలకు తెలియజెప్పాలి. ఆ దిశగానూ మేం కృషి చేస్తున్నాం.

### సఖి.. శిక్షణ

పైన చెప్పిన మూడు క్యాంప్‌లలో పాల్గొన్న అమ్మాయిల్లో ఆసక్తి ఉన్నవాళ్లను 'యంగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ (సఖి)'కు ఎంపిక చేస్తాం. వివిధ విద్యా సంస్థల్లో శిక్షణ ఇచ్చేందుకు వారిని పంపుతాం. సఖి (వలంటీర్) వయసు, విద్యార్థినుల వయసు ఒకటే కావడం వల్ల వాళ్ల మధ్య ఏర్పడే రిలేషన్‌షిప్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. బిడియం మాయమై పోతుంది. 'అక్కా! క్లాత్ వాడితే అసౌకర్యంగా ఉంది, ఏం చేయాలి?', 'మా పొరుగింటాయన ఇబ్బంది పెడుతున్నాడు. ఎవరికి చెప్పాలి?', 'ఐఏఎస్ కావాలంటే ఏం చదవాలి?'.. ఏ సందేహమైనా నిస్సంకోచంగా ముందుంచుతారు. 'ఏ ప్రశ్న అడగాలన్నా అడగండి. తెలిసినంత చెబుతాను. తెలియనిది తెలుసుకుని చెబుతాను' అని సఖి ప్రోత్సహిస్తుంది. కాలేజ్ సురక్షితమైన ప్రదేశం. కాబట్టి అమ్మాయిలు ఓపెన్ అవుతారు. ఆ ఆవరణలోనే ఏదైనా సమస్య ఉంటే మేనేజ్‌మెంట్ జోక్యాన్ని కోరతాం. ఇలా శిక్షణ గొలుసుకట్టుగా సాగిపోతుంది. మా సఖి నుంచి ఇతర ఆడపిల్లలు కూడా స్ఫూర్తి పొందుతారు. 'ఈ అక్క చదువుకుంటున్నది. కాన్ఫిడెన్స్‌తో ఉన్నది. ధైర్యంగా మాట్లాడుతున్నది. నేనూ ఈ అక్కలా కావాలి' అని మిగతా ఆడపిల్లలు కోరుకుంటారు. ఇలా, ఇప్పటి వరకు రెండున్నర లక్షల మందికి అవగాహన కలిగించాం.

# కూతుర్ని అందంగా ముస్తాబు చేయాలన్న సరదా.. ఆ అమ్మను సెలబ్రెటీగా మార్చేసింది !







బిడ్డ కోసం మొదలుపెట్టిన కుట్టుపనిలో.. ఒక బ్రాండ్ స్థాయికి ఎదిగారు. సినిమాలు చూస్తూ, పత్రికలు తిరగేస్తూ.. వినూత్నమైన దుస్తులు కుట్టారు. ఇప్పుడు సినిమా పాటలకు, టీవీ తారలకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. పదో తరగతితో చదువు ఆగిపోయినా.. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఇమేజ్ సృష్టించుకున్నారు రజితా రాజ్ రావుల. చిన్నప్పుడే, పదో తరగతిలో ఉండగానే నా పెండ్లయ్యింది. వెంటనే తల్లినయ్యాను. నా బిడ్డ నాకు బొమ్మలా తోచేది. ఆటబొమ్మలకు దుస్తులు తొడిగి అందంగా ముస్తాబు చేసినట్టు, కూతుర్ని వింతవింత దుస్తులతో అలంకరించడమే నాకు తెలిసిన ఆటా పాటా. మా అత్తగారి పాత చీరలు కత్తిరించి, చేతితోనే రకరకాల దుస్తులు కుట్టేదాన్ని. మా ఆయన కూడా నాలాగే మురిసిపోయేవాడు. మా అమ్మాయి పెద్దయ్యేకొద్దీ.. లంగా, జాకెట్, గౌన్, ఫ్రాక్స్, లంగా–ఓణీ కుట్టడం మొదలు పెట్టాను. తన కోసమే కుట్టుపని కూడా నేర్చుకున్నాను. పెయింటింగ్స్ అంటే చిన్నప్పటి నుంచీ ఇష్టం. దీంతో పాప దుస్తులపై బొమ్మలేసి సరదా తీర్చుకున్నాను. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తోపాటు ఎంబ్రాయిడరీ వర్క్ కూడా మొదలుపెట్టాను. మా ఆయన రైల్వేలో సెక్షన్ ఇంజినీర్‌గా చేసేవాడు. అప్పుడు మేము కాజీ పేటలో ఉండేవాళ్లం. తనకు సీనియర్ సెక్షన్ ఇంజినీర్‌గా ప్రమోషన్ వచ్చింది. సికింద్రాబాద్‌కు బదిలీ చేయడంతో ఇక్కడికి (మల్కాజిగిరి) వచ్చాం. అప్పటికి మా పాప అయిదో తరగతి చదువుతున్నది. తన స్కూల్ డ్రెస్‌లు, ఫ్యాన్సీ డ్రెస్‌లు నేనే కుట్టేదాన్ని. చూసినవాళ్లంతా బాగున్నాయి అనుకునేవారు. తమ పిల్లలకూ కుట్టిపెట్టమని అడిగేవాళ్లు. హైదరాబాద్‌లో ఇంటి ఖర్చులు ఎక్కువ. పాకెట్ మనీ వస్తుంది. కాలక్షేపం కూడా. దీంతో కుట్టడం మొదలుపెట్టాను.

### మ్యాగజైన్లే నా డిజైన్లు

వివిధ పత్రికల్లో కొత్తకొత్త దుస్తులు కనిపించేవి. సినిమా పాటల్లో హీరోయిన్లు వైవిధ్యమైన దుస్తులు ధరించేవారు. అవే నా ఫ్యాషన్ పాఠాలు. అచ్చంగా అలాంటి మెటీరియల్‌ను మార్కెట్లో కొని, మక్కికి మక్కి అదే డిజైన్‌లో డ్రెస్ కుట్టేదాన్ని. నేను కుట్టిన దుస్తులను ఫంక్షన్లు, పండుగలకు ధరించేవారు ఇరుగూపొరుగూ. అలా ఒకరి నుంచి మరొకరు తెలుసుకుని.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. మళ్లీ మళ్లీ కుట్టించుకునేవారు. దీంతో నాకు చేతినిండా పని దొరికింది. ఆదాయం బాగానే ఉండేది. కానీ, వచ్చిన ఆర్డర్లన్నీ కుట్టే తీరిక ఉండేది కాదు. అదే సమయంలో 'అక్కా మాకూ నేర్పించవా ప్లీజ్?' అని అమ్మాయిలు వచ్చేవారు. కాదనలేక, టైలరింగ్ చేస్తూనే టైలర్ ట్రైనర్‌గా మారాను. పిల్లల్ని స్కూల్‌కి పంపాక ఇంటి దగ్గరే టైలరింగ్, ఎంబ్రాయిడరీ క్లాసులు చెప్పాను. ఇరవై సంవత్సరాల నుంచీ శిక్షణ ఇస్తూనే ఉన్నాను. నా దగ్గర నేర్చుకున్న వాళ్లలో కొంతమంది ఇంట్లోనే తమకు కావాల్సినవి కుట్టుకుంటున్నారు. కొంతమంది కుట్టుపనితో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. నాలుగు రాళ్లు సంపాదించుకుందామని మొదలుపెట్టిన వ్యాపకం వందలమందికి జీవనాధారం అయ్యింది. ప్రపంచం మారుతున్నది. మార్కెట్ పెరుగుతున్నది. అవసరాలు అధికం అవుతున్నాయి. కాలానికి అనుగుణంగా.. నలుగురు పనివాళ్లను పెట్టుకుని డిజైనర్ డ్రెస్‌లు తయారు చేయాలని నిర్ణయించుకున్నా.

### నేనొక బ్రాండ్

పది లక్షల రూపాయలు రుణం తీసుకుని అయిదేండ్ల క్రితం వర్క్‌షాప్ ప్రారంభించాను. మగ్గం వర్క్స్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, కస్టమైజ్డ్ డిజైన్స్ చేస్తున్నా. మా ఇంట్లో వాళ్ల పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాలతో 'చోర్స్' అనే బ్రాండ్ సృష్టించాను. డిజైనర్ వేర్ తీసుకువచ్చాను. మొదలుపెట్టిన కొత్తలో బిజినెస్ బాగుండేది. అంతలోనే కరోనా వచ్చింది. వ్యాపారం ఆగిపోయింది. వేలవేల అద్దెలు కట్టాల్సి వచ్చింది. దీంతో బాగా నష్టపోయాను. లాక్‌డౌన్ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించాను. అమ్మకాలు మళ్లీ పెరిగాయి. ప్రస్తుతం, పద్నాలుగు మంది పని చేస్తున్నారు.

### సినిమాల్లో నా డ్రెస్

ఏ సినిమా పాటలు చూసి నాలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పోయానో.. అవే సినిమాల్లో ఇప్పుడు నా డ్రెస్‌లు కనిపిస్తున్నాయి. 'సమ్‌వన్ బిహైండ్' సినిమాలో పాట కోసం మూడు దుస్తులు ఇచ్చాను. టీవీ సీరియల్స్, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సక్సెస్ మీట్స్‌లో.. యాంకర్లకు డ్రెస్‌లు డిజైన్ చేసి ఇస్తున్నాను. 'జీవన జ్యోతి', 'జానకి కలగనలేదు' సీరియల్స్‌కు కాస్ట్యూమ్స్ ఇచ్చాను. ఆ పరిచయాలతో, సొంత అవసరాలకూ సీరియల్ నటీమణులు నా దగ్గరికి వస్తున్నారు. ఆ పరిచయాలకు తోడు వాట్సాప్, ఇన్‌స్టా గ్రామ్, గూగుల్‌లో డ్రెస్‌లు ప్రమోట్ చేస్తున్నాను. ఫ్యామిలీ కాంబో, మదర్ అండ్ చైల్డ్ కాంబో, హల్దీ, సంగీత్, బ్రైడల్, ఫొటోషూట్‌కి బాగా డిమాండ్ ఉంది. ఈవెంట్‌కు తగ్గట్టుగా దుస్తులు తీర్చిదిద్ది ఇస్తున్నాను.

### విజయ రహస్యం

కాలాన్ని బట్టి కొత్త కొత్త ఫ్యాషన్లు పరిచయం అవుతూ ఉంటాయి. వాటిని ఫాలో అయితేనే మన పేరు నిలబడుతుంది. ఇదొక్కటే నా విజయ రహస్యం. ఇరుగుపొరుగుతో మొదలైన అమ్మకాలు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, దుబాయ్ దాకా విస్తరించాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని దేశ విదేశాల్లో ఉన్నవాళ్లకు కొరియర్ చేస్తున్నా. నా కస్టమర్లే నా ప్రచారకర్తలుగా మార్కెట్ పెంచారు. గుర్తు చేసుకుంటే ఈ గెలుపు ఎంత ఆనందంగా ఉందో!

# ఈ క్లిప్స్‌తో చిటికెలో మీకు నచ్చిన రకంగా జడ వేసుకోండి!

జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ ట్కస్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ స్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. ఒక పొడవైన క్లిప్‌లో మూడు, నాలుగు చిన్న క్లిప్పులు ఉంటాయి. పెద్ద క్లిప్పును జుట్టుకు పెట్టాక, పైన పాయలను తీసి మెలివేసి ఈ చిన్న క్లిప్పులలో పెట్టవచ్చు. జుట్టు ముందు భాగంలో ఈ తరహా క్లిప్‌తో ఓ పక్కగా జడ వేసుకుంటే, మరో క్లిప్ అందంగా కనిపించడంతో పాటు అందులోని పాయలు వెరైటీగా అనిపిస్తాయి. కొత్త రకం జడను తలపిస్తాయి. ఈ జడపిన్నును వెనకవైపు పెడితే ఫ్రెంచ్ ప్లెయిట్ తరహాలో జడ అల్లుకోవచ్చు. అలాగే చిన్న చిన్న జడలు అల్లి ఈ చిన్న క్లిప్పుల్లో అమర్చినా వెరైటీ తలకట్టు ఆవిష్కృతం అవుతుంది. ఇదే తరహాలో హెయిర్ బ్యాండ్లూ తయారవుతున్నాయి. అంటే సాధారణ హెయిర్ బ్యాండ్‌లాగే దీన్నీ పెట్టుకోవచ్చు. బ్యాండ్ పైన చుట్టూ చిన్న చిన్న క్లిప్పులు ఉంటాయి. ఈ 'క్లిప్ హెయిర్ బ్యాండ్' లోపల వెంట్రుకలను పాయలు చేసి పెడితే విభిన్నమైన లుక్ మన సొంతం అవుతుంది.





# కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామె అమ్మ !

'నేను.. గే' అని కొడుకు చెబితే..'నువ్వు ఎవరైతేనేం.. నా బిడ్డవే' అంటూ ఆ తల్లి అండగా నిలిచింది. 'ఇక్కడ అవమానాలుంటాయ్. దేశం వదిలి వెళ్లిపో' అని తల్లి హెచ్చరిస్తే..'నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడా కొడుకు. 'ఆ పోరాటానికి నేను మద్దతుగా నడుస్తా' అని మాటిచ్చింది తల్లి. ఇరుగు పొరుగు హేళన చేసినా, బంధుమిత్రులు అంగీకరించకున్నా తన బిడ్డను పై చదువులకు ప్రోత్సహించింది. ఆ అమ్మ పేరు ముకుంద మాల. కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామే అమ్మ! ఆ తల్లి అంతరంగం..నేను ఒక బహుళజాతి కంపెనీలో ఉన్నత ఉద్యోగిని. చదువుకునే రోజుల్లో (విశాఖపట్నంలో) రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యురాలిని కూడా. హాస్పిటల్స్‌కు వెళ్లి రక్తం అవసరం ఉన్న పేషెంట్స్ గురించి జనానికి ఉత్తరాలు రాసేవాళ్లం. కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆహారం అందించేవాళ్లం. ఆ తర్వాత, ఉద్యోగం చేస్తూనే సమాజానికి కొంత సమయం కేటాయించాను. నా వంతుగా హెచ్‌ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం, మందులు ఇప్పించాను. స్కూల్ ఫీజులు కట్టాను. హోమ్స్‌లోని పిల్లలకు ఏ సమస్య వచ్చినా వాటిని తీర్చడా నికి నిర్వాహకులకు సాయపడ్డాను. ఆ పిల్లలు అందరిలా పెరగాలి. మంచి పౌరులు కావాలన్నది నా కోరిక. ఉద్యోగం కారణంగా ఏదైనా ఎన్జీవోలో పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకునే అవకాశం లేదు. నా అవసరం ఉన్న సంస్థలతో కలిసి ప్రయాణిస్తున్నాను.



### సమస్య కాదు.. సహజం

ఓ రోజు మా అబ్బాయి తనే ముందుకొచ్చి. 'నేను గే' అని చెప్పాడు. అప్పుడు, నేను భయపడలేదు. ఏమవుతాడో అని ఆందోళన చెందలేదు. 'నువ్వు నా బిడ్డ. తప్పక నిన్ను సపోర్ట్ చేస్తాను' అని ధైర్యం చెప్పాను. ఇక్కడ అర్థం చేసుకునే జనం ఉండరు కాబట్టి దేశం వదిలి వెళ్లిపొమ్మన్నాను. 'లేదు. నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడు. నా బిడ్డ పోరాటానికి నేను మద్దతుగా నడిచాను. 2012 నుంచి ఎల్‌జీబీటీ కమ్యూనిటీ నిర్వహించే ప్రతి 'ప్రైడ్ మార్చ్'లో మా బాబుతో కలిసి పాల్గొన్నాను. అప్పటి నుంచీ మా అబ్బాయిని సపోర్ట్ చేయడమే కాదు, తనలాంటి వాళ్లందరి కోసం పని చేయడం మొదలు పెట్టాను. ఎవరూ లైంగికతను ఎంచుకుని పుట్టరు. లైంగికత పుట్టుకం త సహజం. గేగా ఉండాలనుకోవడం తన ఇష్టం. తన ఆలోచనలను బలవంతంగా మార్చాలని నేను కనుక అనుకుని ఉంటే, వాడి జీవితం దారి తప్పేది. ఇదేమీ తప్పుకాదు. ప్రపంచం నెమ్మదిగా అర్థం చేసుకుంటున్నది. సమాజం లేకపోయినా బతకొచ్చేమో కానీ బిడ్డ లేకుండా బతకలేను. నేను లేకపోతే నా బిడ్డ బతకలేడు. అందుకే బిడ్డే నా మొదటి ప్రాధాన్యం. మా ఆయన నన్ను సపోర్ట్ చేశారు. కాబట్టే నా బిడ్డ చదువు ఆగిపోలేదు. ఎంబీబీఎస్ చదివి, మాస్టర్ ఆఫ్ సర్జన్ చేశాడు. ఇప్పుడు అమెరికాలో వైద్య శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

### సర్కారు భరోసా

మారుతున్న సమాజానికి తగ్గట్టే ప్రభుత్వాల్లోనూ మార్పులు వస్తున్నాయి. చట్టాలు మారుతున్నాయి. స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 377ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీనిని రద్దు చేయడం లేదా సవరించడం మంచిదని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎల్‌జీబీటీ చట్టం వచ్చాక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వాళ్లను కలిశాం. తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో.. ఆ శాఖ కమిషనర్ జనపనార బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ట్రాన్స్ కమ్యూనిటీకి చెందిన వాళ్లకు భోజనంతో పాటు నెలకు రూ. 15,600 ఇచ్చి జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ అందిస్తున్నారు. రెండో బ్యాచ్ శిక్షణ కొనసాగుతున్నది. 'తెలంగాణ స్టేట్ ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ బోర్డ్'లో సభ్యురాలిగా ప్రభుత్వ దవాఖానాల్లో ట్రాన్స్‌జెండర్స్‌కు వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాను. నా బిడ్డకు ఇంట్లో మద్దతు లభించడం వల్లే అమెరికా వెళ్లి పీహెచ్‌డీ చేస్తున్నాడు. అందరికీ ఇలాంటి భరోసా లభించాలి. అప్పుడే ప్రయోజకులవుతారు. ధైర్యంగా సమాజంలో బతుకుతారు. ఇప్పుడు,ఆ వైపుగానే నా ప్రయాణం.

### మార్పు కోసం పోరాటం

ఏ తల్లికైనా కన్నబిడ్డల మీద ప్రేమ ఉంటుంది. కానీ గే, లెస్బియన్, ట్రాన్స్ జెండర్స్ తల్లి సమాజానికి భయపడుతుంది. బిడ్డల్నీ భయపెడుతుంది. తల్లిదండ్రుల మద్దతు దొరికితే.. ఆ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుంది. జీవితంలో నిలదొక్కుకోగలరు. పిల్లలు తమ కోరిక ప్రకారం కాకుండా.. ఇంట్లో వాళ్ల ఇష్టప్రకారమే దుస్తులు వేసుకోవాల్సి వస్తున్నది. అలంకరణ చేసుకోవాల్సి వస్తున్నది. అవమానాలు, భయాల వల్ల ఇల్లు వదిలి పోతున్నారు. దీంతో చదువు ఆగిపోతుంది. ఉద్యోగం రాదు. జీవితంలో స్థిరపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల మనసెరిగిన దాన్ని కాబట్టే.. హెచ్‌ఐవీ బాధిత పిల్లలు, వృద్ధులు, అనాథలకు సాయపడినట్టే వీళ్లకూ అండగా నిలబడ్డాను. ఇల్లు విడిచిన వాళ్లకు కమ్యూనిటీ ద్వారా ఆశ్రయం కల్పిస్తున్నా. చదువుకోడానికి సాయం చేస్తున్నా. ఉద్యోగాలు ఇప్పిస్తున్నా. పదేండ్ల క్రితమే డిప్యూటీ మేనేజర్‌గా రిటైర్ అయ్యాను. దీంతో వీళ్ల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాను. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయం చేస్తున్నాను. చదువుకుంటానంటే అందుకూ తగిన ఏర్పాట్లు చేస్తాను.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు–రాణి, అబ్బాయి–అమ్మాయి%ొ% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 28 జూన్ 2025



# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.

# నూటొక్క సొరంగాల అద్భుతం


ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందఠరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచిపోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్



టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.


**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం



# సౌత్‌లో ఎంట్రీ ఇస్తోన్న కపూర్ వారసురాలు!



షానయ కపూర్ దక్షిణాది పరిశ్రమలో డెబ్యూ కన్ఫమ్ అయినట్లు చెప్పొచ్చు. ఈ భామ కరణ్ జోహార్ సినిమాతో బాలీవుడ్ కి పరిచయమైంది. కానీ అక్కడింకా బిజీ నటి కాలేదు. తల్లిదండ్రుల సహకారం ఉన్న షానయా ఇంకా కెరీర్ ఆరంభ దశలోనే కనిపిస్తుంది. వృత్తిగత విషయాలకన్నా అమ్మడి పేరు తరుచూ ఎఫైర్ల విషయంలో వినిపిస్తుంది.తాజాగా సౌత్ ఎంట్రీ ఖరారైన నేపథ్యంలో ఇకపై నైనా కెరీర్ పై సీరియస్ గా ఉండే ఛాన్స్ ఉంది. తొటి నటులంతా తెలుగు సినిమాల్లో సత్తా చాటుతోన్న సంగతి తెలిసిందే. జాన్వీకపూర్.. దిశా పటానీ లాంటి భామలు దూసుకుపోతున్న వైనం కనిపిస్తూనే ఉంది.కొత్త భామలు సైతం అంతే ఉత్సాహంతో సత్తా చాటడానికి రెడీ అవుతున్నారు. అనీల్ కపూర్ వారసురాలు సోనమ్ కపూర్ కూడా ఇటీవలే మళ్లీ బాలీవుడ్ కి కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. పెళ్లి..పిల్లల తర్వాత అమ్మడు కొంత గ్యాప్ తీసుకుంది. కంబ్యాక్ నేపథ్యంలో తెలుగు సినిమాలపై దృష్టి పెడుతుందని ప్రచారం సాగుతోంది.

బాలీవుడ్ అంతా ఇప్పుడు టాలీవుడ్ వైపు తొంగి చూస్తోన్న సంగతి తెలిసిందే. అందులోనూ హీరోయిన్లు పిలుపొస్తే ఎగిరెళ్లిపోదామని సిద్దంగా ఉన్నారు. దీపికా పదుకొణే..జాన్వీకపూర్..అలియాభట్.. కియారా అద్వాణీ ఎంట్రీ ఇవ్వడంతో! మిగతా భామల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఛాన్స్ రావాలేగానీ! హీరోతో ఇమేజ్ తో పనిలేకుండా పనిచేయడానికి సిద్దంగా ఉన్నారు. తెలుగు సినిమాకి పాన్ ఇండియాలో ఏర్పడిన క్రేజ్ తోనే ఇదంతా సాధ్యమైంది.ఈ నేపథ్యంలో తాజాగా కపూర్ వారసురాలు సౌత్ ఎంట్రీకి రెడీ అయింది. సంజయ్ కపూర్..మహీప్ కపూర్ కుమార్తె షానయా కపూర్ మాలీవుడ్లో ఎంట్రీ ఇస్తుంది. మోహన్ లాల్ ప్రధాన పాత్ర పోషిస్తోన్న 'వృషభ' సినిమాతో ఎంట్రీ ఇస్తోంది.ఇందులో షానయా పాత్ర పవర్ ఫుల్ గా ఉంటుందిట. తండ్రీ-కుమారుడి మధ్య ఉండే ప్రేమ ద్వేషం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీన్ని పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. దీంతో

# పొట్టి నిక్కరులో కృతి.. వర్షంలో అలా..



కృతి సనన్ తెలుగు ప్రేక్షకుల కు పరిచయమే. మహేష్ వన్ నేనొక్కడినే సినిమా తో ఇక్కడి వారికి పరిచయం అయ్యింది. ఆ మూవీ లో కృతి అందాల కు అందరూ ఫిదా అయ్యారు. కానీ ఆ సినిమా అనుకున్నంత పెద్ద క్లిక్ కాకపోవడంతో ఆమె తెలుగు తెరకు దూరయమ్యారు. బాలీవుడ్ లో మాత్రం వరస సినిమాలు చేసుకుంటూ స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. అయితే చాలా కాలం తర్వాత కృతి సనన్ ఇటీవల ఆదిపురుష్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ పై విమర్శలు వచ్చినా కృతి నటన కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. సీతగా కృతి నటన కు అందరూ మంత్రముగ్ధులైపోయారు.ఈ అందాల భామ సోషల్ మీడియా లోనూ చాలా చరుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోల ను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. వర్షాకాలం మొదలవ్వడంతో ఆ వర్షంలో గొడుగు తో క్యూట్ ఫోజులు ఇచ్చింది. పింక్ కలర్ మినీ జంప్ సూట్ ధరించింది. తన థైస్ కనిపించేలా షో చేస్తూ అందంగా నవ్వుతూ కనిపించింది. ఈ ఫోటోలు ఇప్పుడు అందరి నీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.ఇదిలా ఉండగా ఆదిపురుష్ మూవీ పై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. కానీ ఆ మూవీ ఊహించినంత క్లిక్ కాకపోవడంతో ఆమె ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఈ మూవీ రిజల్ట్ ఎఫెక్ట్ కృతి తన రెమ్యూనరేషన్ కూడా తగ్గించేకుందనే టాక్ నడుస్తోంది.ఇదిలా ఉండగా కృతి సనన్ తన సోదరి నూపూర్ సనన్ తో కలిసి తన సొంత ప్రొడక్షన్ హౌస్ ను ప్రారంభించింది. ప్రొడక్షన్ హౌస్ కి బ్లూ బటర్ఫ్లై హౌస్ అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా లో ఆమె స్వయంగా వెల్లడించారు. దానికి క్యాప్షన్ గా "గేర్ మార్చడానికి సమయం వచ్చింది!" అని పెట్టడం విశేషం.ఇక కృతి సోదరి నుపూర్ సైతం టాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడాని కి రెడీ అయ్యింది. టైగర్ నాగేశ్వరరావు చిత్రం లో రవితేజ తో రొమాన్స్ చేస్తూ నూపూర్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది.



# పాయల్ రాజ్ పుత్‌కి వచ్చిన అవకాశాలు చెడదీసారా?

'ఆర్ ఎక్స్-100' చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన పాయల్ రాజ్ పుత్ సుపరిచితమే. తొలి సినిమా సక్సెస్ తోనే అమ్మడికి టాలీవుడ్ లో బోలెడంత గుర్తింపు దక్కింది. హాట్ అప్పీరియన్స్ తో కుర్రాళ్ల హృదయాల్లో కలల రాణి అయింది. ఆ తర్వాత వరుసగా నాలుగైదు సినిమాలు చేసింది.అయితే ఈవేవి పెద్ద సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవలే తనని మిస్ గైడ్ చేసారని..ఆ కారణంగానే బిజీ స్టార్ కాలేకపోయినట్లు తెలిపింది. అయితే ఆ మిస్ గైడ్ ఎలా జరిగిందన్నది తాజా వెలుగులోకి వచ్చింది.తొలి సినిమా విజయం తర్వాత చాలా అవకాశాలు వచ్చాయట. చాలా మంది నిర్మాతలు అడ్వాన్సులు ఇస్తామని..తమ సినిమాలో నటించాలని బ్రతిమలాడేవారుట. అలాగే దర్శకులు హీరోల సరసన మంచి రోల్స్ రాసారుట.అయితే పాయల్ చుట్టూ ఉన్నా వారు మాటలు విని మోసపోయినట్లు తెలిసింది. చుట్టూ ఉండే భజన బ్యాచ్ ఆ దర్శకుడితో సినిమా వద్దు...ఆ నిర్మాత వద్ద అడ్వాన్స్ తీసుకోవద్దు.. తీసుకుంటే ఇబ్బందులో పడతాం..నేను చెప్పినట్లు చేయండి..అన్నీ సక్రమంగా జరుగతాయని చుట్టూ ఉన్న కొంత మంది గందరగోళానికి గురిచేసారుట.అప్పుడు హైదరాబాద్ లో ఒంటరిగా ఉండటం..తోడుగా ఎవరూ లేకపోవడంతో వాళ్ల మాటలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చిందని...వాళ్లు చేసే..చెప్పేవన్ని..అబద్దాలు.. మోసపూర్తి పనులు అని తెలుసుకోడానికి చాలా సమయం పట్టిందిట. ఈ లోపే జరగాల్సిన నష్టమంతా జరిగిపోయిందని తెలుస్తోంది. ఈ రకమైన పద్దతి ఏ పరిశ్రమలోనూ లేదని...టాలీవుడ్ లోనే ఇలా వెనుకబడి వేధించేవారు..భజన చేసేవారు ఉన్నారని తెలిపింది. ఒంటరిగా ఉండటం వల్ల కూడా చాలా మంది తన దగ్గర అడ్వాటేంజ్ తీసుకోవాలని చూసినట్లు చెప్పుకొచ్చింది. మధ్య వర్తులు తమ వ్యక్తిగత విషయాల్ని తన కెరీర్ లోకి తీసుకొచ్చి ముడిపెట్టే వారని.. అడ్వాన్సులు ఇస్తామన్న నిర్మాతలు చివరి నిమిషంలో వెనక్కి తగ్గడానికి అది ప్రధాన కారణమని తెలిపింది. ప్రస్తుతం ఈ బ్యూటీ 'మంగళవారం' అనే థ్రిల్లర్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.